# మాజీ సిఎంకు యశోదలో చికిత్స

## -కెసిఆర్ పరామర్శించిన మాజీ మంత్రులు ,ఎమ్మెల్యేలు

**మర్కుక్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం రాత్రి ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌లో బాత్రూంకు వెళ్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడ్డారు. దీంతో హుటాహుటిన హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా కెసిఆర్ ఎడమకాలి తొంటి ఎముక విరిగిపోయినట్లు గుర్తించారు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రులు పలువురు కెసిఆర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి కోలుకోవాలని అన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, డిసెంబర్8 ప్రభాతవార్త:**
18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిసా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రజాస్వామ్య దేశం అని, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానంలో ఓటు హక్కు విలువైందని,, ఓటుతో దేశాన్ని, భవిష్యత్తును మార్చుకోవాలని, ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. నూతనంగా 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, భవిష్యత్తును మార్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఫారం-6 ద్వారా నమోదు చేసుకున్న వారి ఓటును బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్‌ల ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1 జనవరి, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరుగా ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 6 జనవరి, 2024 ముసాయిదా జాబితా ప్రకటన, 8 ఫిబ్రవరి, 2024న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్‌లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా, అవగాహన కలిగిస్తూ అధికారులు ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాఓ మార్పులు, చేరుల కోసం బూత్ లెవెల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చిని సూచించారు. గ్రామాల వారీగా ఫారం-6ను త్వరితగతిన ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బీఎల్‌వోలు, బీఎల్‌వోల సూజర్‌వైజర్‌ల ద్వారా సమాచారం తెలుసుకోవాలన్నారు. త్వరలో స్థానిక సంస్థలకు జరుగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు.

# లింగంపల్లికి ఎలక్ట్రిక్ రైలుకు ప్రతిపాదనలు

## -రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్



రైల్వే బోర్డు సమావేశంలో పాల్గొన్న డిఆర్‌యుసి సభ్యులు షేక్ ఫరీద్

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ డీఆర్‌ఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డీఆర్‌యూసి 169వ సమావేశంలో రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ మాట్లాడుతూ కోహీర్ రైల్వే స్టేషన్‌కు నుసంధానించబడిన రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి కోసం ప్రాతినిధ్యం వహించామన్నారు. వెంతెనలతో పాటు కర్నాటకలోని బీదర్ నుంచి లింగంపల్లి మెమో ఎలక్ట్రికన రైలు కోసం సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఎంపి బిబి పాటిల్ కృషితో జహీరాబాద్ రైల్వే స్టేషన్‌కు అమృత్ భారత్ రైల్వే స్టేషన్ హోదా వచ్చిందని గుర్తు చేశారు. అమృత్ భారత్ కార్యక్రమం ప్రారంభించాలని ఆయన సూచించారు. సమావేశంలో రైల్వే బోర్డు సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు భరతేష్ కుమార్ జైన్, యం బస్వరాజ్, సీనియర్ డిసిఎం కార్యదర్శి, రైల్వే అడ్వైజరీ బోర్డు సభ్యులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్‌లో ఉదయం కమ్ముకున్న పొగ మంచు



పుల్కల్‌లో కమ్మేసిన పొగమంచు

# గ్రామాలను కమ్మేసిన పొగమంచు

**న్యాల్‌కల్, డిసెంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాలు ఉదయం 9 గంటల వరకు పొగమంచుతో కమ్ముకున్నాయి. చలి కాలం కావడంతో పాటు తుఫాను ప్రభావంతో గ్రామాలు మంచుతో ముసురుకున్నాయి. గ్రామాల్లోని ప్రజలు పొగమంచు కారణంగా ఇండ్లకే పరిమితం అయ్యారు. ఉదయం 9 గంటల తర్వాతనే పొగమంచు కొద్ది కొద్దిగా తొలగిపోవడంతో ప్రజలు ఇండ్ల బయటకు వచ్చి తమ పనులను చేసుకున్నారు.

**పుల్కల్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాలు శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి 9 గంటల వరకు పొగ మంచు కమ్మేసింది. గ్రామాల్లో పొగమంచు కమ్ముకోవడంతో ప్రజలు పాట్లు పడాల్సి వచ్చింది. రోడ్లపై ఎదురుగా వస్తున్న వాహనాలు కానరాక వాహనాల చోదుకలు ఇబ్బందులు పడ్డారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు చలిని చట్టుకోలేక ఇండ్లకూ పరిమితం అయ్యారు. రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యంతో రైతులు ఓ వైపు అవస్థలు పడుతుండగా పొగ మంచుతో మరో వైపు అవస్థలు పాట్లు పడాల్సి వస్తోంది.

# మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత



మాట్లాడుతున్న అడిషనల్ డిసిపి అంది శ్రీనివాస్‌రావు

## -చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
## -సిద్దిపేట అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు

**అక్కన్నపేట,డిసెంబరు08,ప్రభాతవార్త**
మహిళల భద్రత మా ముఖ్య భాద్యత అని సిద్దిపేట అడిషనల్ డిసిపి అందె శ్రీనివాస్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని కెజివిబి పాఠశాలలోని విద్యార్థినులకు మహిళా రక్షణ,ర్యాగింగ్,ఈవిటీజింగ్,ఫోక్సో చట్టంతో పాటు మహిళలకు,విద్యార్థులకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు,బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,వారికి రక్షణగా ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు.విద్యార్థి దశలో కష్టపడి చదివితే కన్నత స్థానాల్లో నిలవవచ్చని,చదువుకునే సమయంలో సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండాలని,అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్లకు,మెసేజ్‌లకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదన్నారు.ఎవరైనా ఎవరైనా వెంటపడినట్లు అనిపిస్తే వెంటనే 100,112,1098 నంబర్లతో పాటు షీటీమ్ వాట్సప్ నంబర్ 8712667343,మహిళా పోలీస్ స్టేషన్ నంబర్ 8712667435,హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీవింగ్ 9440700906లకు లేదా 04027852246 నంబర్లతో పాటు లేదా ఫేస్‌బుక్‌లో ఎస్‌డిపిటి ఎస్‌హెచ్‌ఈఈటిఈఎమ్,మెయిల్ ఎస్‌డిపిటిఎస్‌హెచ్‌ఈఈటి ఈఎఎం ఎట్ జిమెయిల్.సిఓఎంకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.పిర్యాదు అందిన వెంటనే 10 నిమిషాల్లో అక్కడికి చేరుకుంటామ న్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,సిఐ ఎర్రల కిరణ్,హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరితతో పాటు పోలీస్,అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల నిర్ణయం మేరకే నివేదిక అందిస్తాం

**బెజ్జంకి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
గ్రామస్తుల అభిప్రాయం మేరకే జిల్లా పాలానాధికారికి నివేదికను అందిస్తామని డిఎల్‌పిఓ వీరభద్రయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన ఇథనాల్ కర్మాగారం ఏర్పాటు నిలిపి వేయాలని గ్రామస్తులు, పాలకవర్గం గత కొద్ది రోజులుగా గ్రామ పంచాయతీ ఎదుట నిరవధిక సమ్మెకు దిగడంతో డిఎల్‌పిఓ వీరభద్రయ్య గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కర్మగారం ఏర్పాటు చేసేందుకు సంబంధిత అన్ని శాఖల నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతనే కంపెనీ ప్రారంభం అవుతుందని గ్రామ పంచాయతీ నుంచి తీర్మాణం ఇచ్చిన తర్వాత రద్దు చేసే అధికారం కేవలం జిల్లా పాలనాధికారికి మాత్రమే ఉంటుందన్నారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు నివేదికను జిల్లా పాలనాధికారికి సమర్పిస్తానని తెలిపారు. అలాగే గ్రామ సభ ఏర్పాటు చేసుకొని చర్చించిన తర్వాతనే అనుమతులు ఇవ్వండనీ సంబంధిత శాఖలకు కూడా లిఖిత పూర్వకంగా మీ మీ అభిప్రాయాలను తెలియజేయగలరని సూచించారు. ఇథనాల్ కంపెనీ ప్రతినిధులు వివరిస్తూ కర్మగారం వలన మానవాళికి ఎలాంటి నష్టం జరగదని అలాగే గ్రామంలో యువతకే ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గ్రామస్తులు మాత్రం ససేమిరా అంటూ గ్రామంలో మూడు రైస్ మిల్లులు ప్రారంభించే సమయంలో ఇలాగే మాయమాటలు చెప్పి మిల్లులను ప్రారంభించారని తెలిపారు. గ్రామంలో నీటి కాలుష్యంతో పాటు వాయు కాలుష్యం పెరిగి గ్రామంలో పంట పొలాలు, పశువులు రోగాల పాలవుతున్నాయని వాపోయారు. ఇథనాల్ కర్మగాగారం ఏర్పాటుకు ఒప్పుకుంటే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని వారు పేర్కొన్నారు. జిల్లా పాలనాధికారి తమ గ్రామ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ

# అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా..

## -మైనంపల్లి హనుమంతరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మైనంపల్లి హనుమంతరావు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్8 ప్రభాతవార్త:**
మెదక్ నియోజకవర్గ ప్రజలను నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు మరిచిపోనని, అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా అని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మెదక్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ అగస్టులో వెంకటేశ్వర స్వామి ప్రభుత్వాన్ని గద్దె దించాలని మొక్కడం జరిగిందని తెలిపారు. మైనంపల్లి రోహిత్ గెలవాలని బీఆర్‌ఎస్‌లో పని చేసిన ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మల్కాజిగిరి ముఖ్యం కాదు.. మెదక్ ముఖ్యమని అన్నారు. వెంకటేశ్వర స్వామిని మళ్లీ దర్శించుకొని థాంక్స్ చెబుతానని, పదేళ్లలో జరగని న్యాయం చేస్తామన్నారు. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తామన్నారు. ఏడుపాయల అమ్మవారి ఆశీర్వాదంతో మెదక్ అభివృద్ధికి కృషి చేస్తామని, యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# 11న కలెక్టరేట్‌లో ప్రజావాణి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 11న సోమవారం ఎప్పటిలాగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసి ఎన్నికల కోడ్ ఎత్తివేసినందున తిరిగి ఈనెల 11న సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# అన్ని దానాలకన్న రక్తదానం మిన్న

**నారాయణఖేడ్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**
అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని నారాయణఖేడ్ హెచ్‌డీఎఫ్ బ్యాంకు మేనేజరు మాధవి కోటం అన్నారు. శుక్రవారం హెచ్‌డిఎఫ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు గా 30మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మేనే జర్ మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని అక్షర ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో మంచి స్పందన వచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని బ్రాంచిలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. నారాయణఖేడ్ లో రక్తదానం చేసిన బ్లడ్ డోనర్స్‌కు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గోపాల్ రాథోడ్, కిరణ్ కుమార్, విశ్వనాథ్, బ్లడ్ డోనర్స్, వ్యవస్థాపకులు ముజహీద్ చిస్తి, సభ్యులు సంతోష్‌రావు, అక్షర ఆసుపత్రి డాక్టరు గిర్మాజీ అనిల్‌రావు, ఎక్త అనిల్‌రావు, సిబ్బంది రాజేష్, సత్యనారాయణ, నర్సు లత, పుష్పాలత పాల్గొన్నారు.

# కొడకంచిలో 14 కేజీల అల్ప్రాజోలం స్వాధీనం

## - ఓస్‌ఓటీ పోలీసులు



వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న ఎస్పీ రూపేష్



స్వాధీనం చేసుకున్న అల్ప్రాజోలం

**పటాన్‌చెరు,నవంబర్ 8,ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ కొడకంచి శివారు ప్రాంతంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని ఎస్‌ఓటి పోలీసుల గుర్తించారు. గత 6 నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా అల్ప్రా జోలం, హెరైన్, కోకైన్ పలు రకాల డ్రగ్స్‌ను తయారు చేస్తున్నట్లుగా పోలీసులకు విశ్వసనీయ సమాచారం రాగా, దీంతో ఎస్‌ఓటి పోలీసులు అక్రమంగా డ్రగ్స్ తయారుచేస్తున్న ప్రాంతంపై నిఘా పెట్టారు. అదునుచూసుకున్న పోలీసులు డ్రగ్ తయారి కేంద్రంపై చాకచక్యంగా వ్యవహరించి 14 కిలోల అల్ప్రాజోలం ను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఓ బిఆర్‌ఎస్ జిల్లా నేత కనుసన్నల్లో ఈ డ్రగ్స్ వ్యాపారం జరుగుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్ తయారి కేంద్రం వద్ద ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తిసుకున్నారు. అదుపులోకి తిసుకున్నవారిలో మహ్మద్ యూనస్ ఆలియాస్ బక్కరాజు, గుండ్ల మాచనూర్‌కి చెందిన శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, కొడకంచికి చెందిన నిర్మల్‌గౌడ్, శివశంకర్ గౌడ్, ఇస్నాపూర్‌కి చెందిన మాణిక్యాల రావు, బీరం గూడకి చెందిన రాహుల్‌రెడ్డిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఎస్పి చెన్నూర్, రూపెష్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సన్మానించిన నాయకులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదారాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పార్టీ నాయకులు తాదూరి శ్రీనివాస్‌గౌడ్, చెంది రెడ్డి తిరుపతిరెడ్డి, వంగరి నాగరాజు తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.



రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న ఆ పార్టీ నాయకులు

# ఇళ్ల మధ్య ఉన్న మద్యం దుకాణం ఎత్తివేయాలి

**-ఇంటిముందే మద్యం సేవిస్తున్నా పట్టించుకోని అధికారులు**
**-వాకిట్లోనే వాంతులు, మూత్ర విసర్జన**
**-కలెక్టర్‌తో పాటు సచివాలయంలో ఫిర్యాదు**
**-రామాయంపేట బాలాజీనగర్ వాసుల ఆవేదన**

**రామాయంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
ప్రభుత్వానికి ఆదాయం తప్ప, ప్రజల ఇబ్బందులు పట్టడం లేదు...సుమారు నెల రోజుల నుంచి మద్యం షాపును తొలగించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకునేనాథుడే కరువయ్యాడు...వివరాల్లోకి వెళ్తే ఇళ్లమధ్యలో ఉన్న మద్యం దుకాణంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రామాయంపేట పట్టణంలోని బాలాజీ నగర్ కాలనీకి చెందిన గడీల భాస్కర్, గంట శోభ, కటికె రతన్‌లాల్, గాట్ల ప్రవీణ్, దేవుని సురేష్, ఎడ్ల సుధాకర్‌రెడ్డి, దేవుని నాగరాజుతో పాటు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని మెదక్ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర వైన్స్ వెనుక భాగంలో ఉన్న కాలనీ వాసులు గత రెండేళ్లుగా మద్యం షాపుకు వచ్చే మందుబాబులతో నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. ఇండ్ల ముందరే యదేచ్ఛగా మద్యం తాగి, వాకిట్లోనే వాంతులు చేసుకుంటున్నారని, మూత్ర విసర్జన కూడా కానిస్తున్నారని అన్నారు. ఇంట్లో నుండి మహిళలు బయటకు రావాలంటేనే జంకుతున్నారన్నారు. ఈ విషయమై గతంలో రామాయంపేట మున్సిపల్ కార్యాల యం, ఎక్సైజ్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అలాగే జిల్లా ఎక్సైజ్ కార్యాలయం, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ కమీషనర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యాలయం,రాష్ట్ర సచివాలయంలో కూడా ఫిర్యాదు చేశామని, అయినా పట్టించుకునే వారే కరువయ్యారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం ప్రియుల ఆగడాలతో రెండేళ్లుగా ఇబ్బంది పడుతున్నామని, నూతన మద్యం షాప్‌కైనా అనుమతులు ఇవ్వద్దని, గత నెల రోజులుగా స్థానిక కార్యాలయాల నుండి రాష్ట్ర కార్యాలయాల వరకు ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తమ విజ్ఞప్తిలను పక్కనపెట్టి, తిరిగి యదేచ్ఛగా అదే స్థలంలో వైన్స్‌కు అనుమతులు ఇచ్చారని తెలిపారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంకటేశ్వర వైన్స్‌ను ఎత్తివేసి, ఇతర ప్రాంతాలకు తరలించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తాము ప్రజా సేవకులమని, ప్రజల ప్రభుత్వమని చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ బాధలను అర్థం చేసుకొని, వెంటనే ఇండ్ల మధ్యన ఉన్న మద్యం దుకాణాన్ని వేరే చోటికి మార్చాలని కాలనీ వాసులు మొరపెట్టుకుంటున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## -నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం -మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సా రెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రెండు గ్యారంటీలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల పెంపు అమలులోకి వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అందరికీ పల్లె వెలుగు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం గురించే ఆలోచిస్తుందని, ఆరు గ్యారంటీలను విడతల వారీగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక, కొనుగోలు కేంద్రాలు లేక దళారులను ఆశ్రయించారని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఇదిలా ఉండగా శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, రంగారెడ్డి, ముత్యాలు, గొల్లపల్లి నరేందర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, గుండన్నపల్లి సత్యం, గుండు లక్ష్మణ్, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు నాగరాజు, మైనార్టీ నాయకులు అజ్గర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, టిల్లురెడ్డి, ఎస్సీసెల్ మండల నాయకుడు శివులు, మామిడి కృష్ణ, శ్రావణ్‌కుమార్, కరుణాకర్, సుదర్శన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచుకురిసిన వేళ

**చిన్నశంకరంపేట,నవంబర్ 8,ప్రభాతవార్త:**
ఎటు చూసినా దట్టంగా కమ్ముకున్న పొగమంచు వర్షపుధారలా కురుస్తున్న మంచు తుంపరలు... శ్వేత వర్ణంలో మెరిసిపోయే మంచు దుప్పట్లు... పట్టణ ప్రజల్ని ఆహ్లాదపర్చాయి. శుక్రవారం మండల కేంద్రమైన చిన్నశంకరంపేటతో పాటు అన్ని గ్రామాల్లో ఉదయం పోగమంచు దట్టంగా కమ్ముకుంది.రొడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుంటే మనిషి దగ్గర వరకు వచ్చేంతవరకు కనిపించని రీతిలో పొగ మంచు ఉక్కిరి బిక్కిరి చేసింది. 9 గంటల వరకు కూడ పోగ మంచు నిండి ఉండటంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించారు.



మంచు దుప్పటిలో లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్న వాహనదారులు

## కాళోజీ విగ్రహావిష్కరణకు స్థలం కేటాయించాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ ఆత్మ, ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు విగ్రహం ఏర్పాటుకు సిఎం స్థలాలన్ని కేటాయించాలని ఎఐసిసి ఓబిసి జాయింట్ కో-ఆర్డినేటర్ మాధంశెట్టి అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని అనిల్‌కుమార్ కలిసి ఘనంగా సత్కరించి, అభినందలను తెలియజేసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు విగ్రహాన్ని సచివాలయం ఎదుటగాని, తెలంగాణ అమరవీరుల జ్యోతి ఎదుటగాని ప్రతిష్టించేందుకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కళోజి నారాయణరావు తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఆత్మ తెలంగాణపైనే ఉందని, ఎన్నో కవితలు రాసి ప్రజాకవిగా గుర్తింపు పొంది, కేంద్ర ప్రభుత్వంచే పద్మ విభూషణ్ అవార్డును పొందారని అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ఇలాంటి మహనుభావుడి విగ్రహం ప్రతిష్టిస్తే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు.

## పనులు ఆలస్యం.. ట్రాఫిక్, పొల్యూషన్

### ఇబ్బందిపడుతున్న జనం



కొంపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి ప్రధాన కూడలి నుంచి దూలపల్లి వెళ్ళే రోడ్డు పనులు ఆలస్యమవుతుండటంతో వాహనదారులు రోజు నరక యాతన పడుతున్నారు. గతకొద్ది నెలల క్రితం కొంపల్లి నుంచి దూలపల్లి మీదుగా బహదూర్పల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న టైమ్ కంటే పనులు ఆలస్యమవుతుండటంతో రోజు వేల సంఖ్యల్లో వాహనాలు అటు ఇటుగా రాకపోకలు జరుగుతుంటాయి. సాయంత్రం అయితే కాలేజ్ బస్‌లు కూడా రావడంతో కిలోమీటర్స్ మేర ట్రాఫిక్‌తో పాటు పొల్యూషన్ ఎక్కువగా ఉండటంతో ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు పొల్యూషన్‌లో ఊపిరి తీసుకోవటానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులు ముగించాలని వాహనదారులతో పాటు ఆ ప్రాంతవాసులు వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నూతన మంత్రులకు శృతిలయ సీల్‌వెల్‌ల అభినందనలు

రవీంద్రభారతి, డిసెంబరు 8 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం పరిరక్షించే విధానాలతో అహర్నిశలు శ్రమిస్తూ బడుగు బలహీనవర్గాలకు చేరువగా, సకల ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, ప్రజాభిమానాలను చూరగొనే విధంగా ప్రజాదర్బార్‌ను ఏర్పాటుచేసి యావత్ ప్రజలతో మమేకమై కలిసిమెలిసి ప్రజలకు అన్నివేళలా తానుంటానన్న భరోసా కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రముఖ సంస్థలు సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ హృదయపూర్వకంగా అభినందిస్తూ స్వాగతిస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సరైన ఆదరణ లభించని నిరాశావాదుల ఆశలు చిగురించేలా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న సంపూర్ణ విశ్వాసంతోపాటు సాంస్కృతిక కళారంగాలకు మరింత ఆదరణ, ప్రోత్సాహమివ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో, నూతన మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులకు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ బి.భీమ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితర సభ్యులు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తా

### ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమోలు రేవంత్‌రెడ్డి ఆ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ విభాగం అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ వివరించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని, కనీస వేతనం రూ.35వేలుతో పాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుంచి పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్‌సిలో నియమించాలని, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించి ఉద్యోగికి ప్రభుత్వం నుంచి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించి, ఉద్యోగులందరికి హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. తాము చేసిన విజ్ఞప్తిని సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఒయూలో నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న భీమ్‌రావ్ నాయక్ ఇతర నేతలు

తార్నాక, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఓ.యూలో ఈ నెల 30న నిర్వహించనున్న నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్‌రావ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమ్‌రావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగ వ్యతిరేక పాలన కొనసాగిందన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత ఎంతో మంది నిరుద్యోగుల మరణానికి కారణమైందని ఆరోపించారు. ఎన్నికల సమీపంలో 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు అన్ని చెప్పి భర్తీ క్రమంలో 17 రకాల ఉద్యోగాలను టీఎస్పీఎస్సీ వేదిక ద్వార అమ్ముకొని తెలంగాణ నిరుద్యోగుల ఉసురు తీసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో నిరుద్యోగులు సఫలీకృతం అయ్యారని చెప్పారు. ప్రతి గ్రామంలో నిరద్యోగులు వారికి జరిగిన అన్యాయంపై ప్రచారం చేశారని చెప్పారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోశించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన భరోసాను, నమ్మకాన్ని గుర్తుంచుకొని ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను ఈ నెల 30ల లక్ష మందితో నిర్వహించబోతున్నామని భీమ్‌రావ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడతన పల్లి విజయ్, స్కాలర్ కొర్ర ఈశ్వర్ లాల్, కాంగ్రెస్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తిరుపతి రెడ్డి, బా.బాలునాయక్, బాబునాయక్, చందు నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చార్మినార్ నియోజకవర్గంలో జీర్ణించుకోలేపోతున్న బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కలేదు.సార్వత్రిక ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మహ్మద్ సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ తరుపున పోటీ చేశారు.చార్మినార్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరుపున పోటీ చేసిన మీర్ జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్థిపై 22858 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.కాగా 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరుపున చార్మినార్ నుంచి బరిలోకి దిగిన మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కేవలం 6223 ఓట్లు మాత్రమే దక్కాయి.కాగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో రెండవ సారి సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీ చేశారు.చార్మినార్‌లో ఎంఐఎం విజయం సాధించగా,బిజెపి రెండవ, కాంగ్రెస్ మూడవ స్థానంలో ఉండగా,బిఆర్ఎస్‌కు నాలుగువ స్థానం దక్కింది.చార్మినార్ బిఆర్ఎస్ అభ్యర్ధి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి 8853 ఓట్లు లభించాయి.2018,2023 రెండు సార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కనీసం డిపాజిట్ కూడ దక్కలేదు.నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకు లు రెండవ సారి లోధీకి చార్మినార్ టిక్కెట్ కేటాయించవద్దని పలు మార్లు పార్టీ అధిష్టానానికి మొర పెట్టుకున్నారు.ఎంఐఎం, బిఆర్ఎస్‌లు స్నేహ పూర్వకంగా ఎన్నికల్లో పోటీ చేశాయి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కూడ నామ మాత్రంగానే జరిగింది.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ కూడ దక్కక పోవటంతో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే లాస్య



ఎమ్మెల్యే లాస్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆశా వర్కర్లు

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిని గడపగడపకు చేరవేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. శుక్రవారం 5వ వార్డు గృహలక్ష్మి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే లాస్య నందితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ ప్రజలందరికి అండగా ఉంటానన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ డిస్పెన్షరీలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నివేధిత, తేలుకుంట సతీష్ గుప్త, ఎం.హన్మంత్ రావ్ యాదవ్, వినోద్, భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే లాస్యకు అభినందనలు తెలిపిన అధికారులు**

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందితను శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీర్లు, కంటోన్మెంట్ బోర్డు మెడికల్ విభాగం అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లాస్యను కలిసిన వారిలో జిహెచ్ఎంసి ఈఈ సుదర్శర్, డి.ఈ, అంజనేయులు, ఏఈ రవిందర్, మెడికల్ అధికారులు రాజకుమారి, విశాల్ రాజ్, నాగార్జున, శ్వేత, శ్రీలక్ష్మి, యామిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల కింద నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బాధిత రైతాంగ పోరాట వేదిక డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: సీతారాం ప్రాజెక్టు బాధిత రైతులకు న్యాయం చేయాలని భాదిత రైతాంగ పోరాట వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర రైతులకు ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా అన్యాయం జరిగిందని, ఎకరానికి 35 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వేదిక కోరింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట వేదిక కన్వీనర్ తన్నీరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల నగరంలో వేదిక ఆధ్వర్యంలో 'ధర్మాగ్రహ సభ' నిర్వహించడం జరిగిందని, ఈ సభలో అమోదించిన పలు తీర్మానాలను వెల్లడించారు. చందనవల్లిలో ఇన్‌ఫ్రా అనే సంస్థతో ప్రభుత్వం ఆ దళారి సంస్థతో కలిసి బాధితులకు కేవలం ఒక ఎకరంకు 8 లక్షల రూపాయలు చెల్లించి, ప్రభుత్వం 80 లక్షల నుంచి కొటిన్నర వరకు కంపెనీలకు విక్రయించి దళారిలా వ్యవహరించిందని, కాళేశ్వరం నీటి పారుదల కోసం కట్టిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు బాధితులకు రావాల్సిన న్యాయమైన పరిహారం చెల్లించాలని, తాండూరు ఏరియాలో చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ, రైల్వే ట్రాక్ బాధితులకు ప్రభుత్వం, కంపెనీలు కలిసి మోసం చేశాయని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని, ఆ మండలాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎపి రాజధాని అమరావతికి ఉచితంగా భూములు ఇచ్చిన రైతుల జీవ విధ్వంసం, కుట్రలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిచే విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని, కరోనా మరణాలు, వైద్యం అప్పులతో అల్లాడిపోతున్న బాధిత రైతాంగాన్ని అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రిలీవర్లకు మాగంటి సత్కారం



సమావేశంలో మాట్లాడుతున్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షంషీర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ బూత్ ఏజెంట్‌లు, రిలీవర్లు, ముఖ్య నాయకులు, మహిళా నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో నేతలందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి షరీఫ్, సీనియర్ నాయకులు తన్ను ఖాన్, జావీద్ కృష్ణ కుమార్ అజీమ్, ముస్తాక్, అహ్మద్, కళ్యాణి, ముబీన్, సలీమ్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం రాత్రి దురదృష్టవశాత్తు క్రింద పడటం వలన కాలుకు గాయం కావడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అలాగే శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ కెసిఆర్ గాయపడిన విషయాన్ని తెలుసుకుని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షమమే ధ్యేయంగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని దేవున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : సనత్‌నగర్‌లోని జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. నోమాన్ తల్లి, మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్ భార్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టిలో గల వారి నివాసానికి వెళ్ళి నోమాన్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పి.శేఖర్, మాజీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు పాజిల్, కరీం, జమీర్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన సెల్‌ఫోన్‌లు బాధితులకు అందించిన చిక్కడపల్లి సిఐ



చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీ గురైన వారికి చెందిన సెల్‌ఫోన్‌లను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య శుక్రవారం అందించారు. శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో చోరీకి గురైన ఏడు సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి పోగొట్టుకున్న వారికి అందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐకి ధన్యవాదాలు తెలిపాలు. ఈ సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన క్రైం కానిస్టేబుల్ ప్రశాంత్‌ను ఈ సందర్భంగా సిఐతో పాటు బాధితులు అభినందనలు తెలిపారు.

## తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ.. 30గ్రాముల బంగారం అపహారణ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దుండిగల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్ళిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్‌లో నివాసం ఉంటున్న గుండు నర్సయ్య వ్యాపరస్తుడు. ఈ నెల 2వ తేదీన నర్సయ్య దంపతులు ఇంటికి తాళం వేసి నిజాంపేట్‌లో నివాసం ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్ళారు. 4వ తేదీన నర్సయ్య గాగిల్లాపూర్‌కు తన పనులు ముగించుకుని తిరిగి కుమారుడి వద్దకు వెళ్ళారు. శుక్రవారం ఉదయం 6:30 గంగల ప్రాంతంలో నర్సయ్య దంపతులు చర్చి గాగిల్లాపూర్‌లోనితమ నివాసానికి చేరుకోగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. అనుమానంతో లోనికి వెళ్ళగా బీరువా పగులగొట్టి అందులోని బట్టలు వస్తువులు కిందపడిపోయి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బీరువాలో ఉన్న 30గ్రాముల బంగారు ఆభరణాలు, 750 గ్రాముల వెండి ఆభరణాలు చోరికి గురైనట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కూకట్‌పల్లి జెఎన్‌టియూ యూనివర్సిటిలో 16న మెగా జాబ్ మేళా




గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్సలర్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సాంకేతిక విశ్వ విద్యాలయం (జెఎన్‌టియుసి)లో డిసెంబర్ 16వ తేదీన మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. జాబ్ మేలా గోడ పత్రికను శుక్రవారం యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ కట్ట నరసింహారెడ్డి ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమార్‌రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ మంజూరుహుసేన్, డైరెక్టర్ డాక్టర్ ఎ.గోవర్ధన్, యూనివర్శిటీ ఇండస్ట్రీయల్ ఇంటరెక్షన్ సెల్ డైరెక్టర్ తార కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జె.సురేష్ కుమార్, కంపెనీ సీఈఓలు ఆయా కంపెనీల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాను నైపుణ్య హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ, సేవ ఇంటర్ నేషనల్ వారు సంయుక్తంగా నిర్వహించనున్నారు. దాదాపు 100 కంపెనీల వారు జాబ్ మేళాలో పాల్గొనే వారికి అవసరం ఉన్న వారికి నియామకం చేపట్టనున్నారని చెప్పారు. చదువుకున్న వారు వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కోసం అనేక కంపెనీల చుట్టూ తిరగడం సాధరణ విషయం కానీ, ఇక్కడ సుభద్ర నైపుణ్య ఫౌండర్, జెఎన్‌టియూ వేదికగా అనేక మంచి మంచి కంపెనీల వారిని ఆహ్వానం చేసి ఆయా కంపెనీలకు అవసరం ఉన్న సాంకేతిక, ఆఫీస్ వర్క్ లేదా ఇతర అవసరం కోసం వారే ముందుకు వచ్చి నియామకాలు చేయడం నిరుద్యోగ యువతకు మంచి అవకాశం ఇస్తున్నారన్నారు. జెఎన్‌టియు యూనివర్సిటి క్యాంపస్ విద్యార్థులతో పాటు బయట చదువుకున్నవారు ఇతర అనేక కాలేజీలలో చదువుకున్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం పొందవచ్చని అన్నారు. నిరుద్యోగ యువత 10వ తరగతి, ఇంటర్, బీటెక్, ఎంటెక్, బీఫామ్, ఎమ్‌ఫామ్, ఐటికోర్స్, బ్యాంకు అన్ని రంగాలలో వారు పాల్గొనవచ్చునని తెలిపారు.

## బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి రెండోవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలని, ప్రజలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతుల్లా తయారు చేయరాదని, రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థను లాభసాటిగా కొనసాగించాలని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల మన్నలను పొందేలా పాలన అందించాలని ఆయన సిఎంను కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిసిన రాజేశ్వర్‌యాదవ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావ్‌పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ ప్రగతి భవన్ పేరును జ్యోతిరావ్‌పూలే ప్రజా భవన్‌గా మార్చినందుకు సిఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బిసి విద్యార్థులకు పెండింగ్‌లోఉన్న ఐదువేల కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని, విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేదిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అలాగే బడ్జెట్ సమావేశాల్లో బిసి కార్పోరేషన్‌కు అధికంగా నిధులు విడుదల చేయాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంను కలిసినవారిలో రవికుమార్, సాయి వర్ధన్ తదితరులు ఉన్నారు.

## సోనియా గాంధీని కలిసిన సర్వే సత్య నారాయణ



కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ శుక్రవారం న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ హౌజ్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీ.ఎన్

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మర్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుజిడి పైప్‌లైన్ పనులను ప్రారంభించిన డిప్యూటి మేయర్

నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7వ డివిజన్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న యుజిడి పైప్‌లైన్ పనులను శుక్రవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుజిడి పైప్‌లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ హరియా నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఠాకూర్‌ను కలిసిన కోలన్ శ్రీనివాస్‌రెడ్డి



నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, వంశీ, ప్రేమ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్‌షాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ నుండి బాపూజీ నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలోని ఓ ఖాళీ స్థలంలో అక్రమంగా షెడ్డును ఏర్పాటు చేసి వైన్‌షాప్‌ను కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఉజ్జయిని వైన్స్ నిర్వాహకుడు ఎస్.శివ కుమార్‌కు సోకాస్ నోటీస్ అందజేసినప్పటికి నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా మద్యాన్ని విక్రయిస్తున్నాడు. ఈ ఖాళీ స్థలం పక్కనే అతి పెద్ద నాలా ప్రమాదకరంగా ఉన్నది. ఈ వైన్‌షాప్ కొనసాగిస్తే తాగుబోతులు నాలాలో పడే ప్రమాదం ఉంది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్ షాప్‌ను వెంటను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## బీసీ రాజ్యాధికార సమితి పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి పోలీసు ఎంప్లాయిస్ సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్ నియమితులయ్యారు. ఈవమేరకు సమితి అధినేత దాసుసురేశ్ బాగ్‌లింగంపల్లిలోని కేంద్రంలో కార్యాలయంలో నియామ కపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియ మితు లైన రవీందర్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు సంబంధించిన న్యాయ మైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, బీసీలకు దక్కాల్సిన హక్కులను అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు.

## నూతన ప్రభుత్వానికి సహకరిస్తాం

**-జిల్లా టిఎన్జీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు**



విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా టిఎన్జీవోల అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో నూతనంగా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం పది లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టిఎన్జీవోల సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వాని స్వాగతిస్తూ నూతన సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు ఎప్పుడూ ఏ ప్రభుత్వం వచ్చినా ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రభుత్వ ఉద్యోగులందరూ పని చేస్తారని తెలిపారు. గత 10 యేండ్లుగా ఉన్న ప్రభుత్వానికి సహకరించినట్లే నూతన ప్రభుత్వానికి జిల్లాలోని ఉద్యోగులు సహకరించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకవస్తామన్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైనా ప్రతి ఒక్కరికి జిల్లా టిఎన్జీవోల సంఘం పక్షణ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా టిఎన్జీవోల సంఘం ప్రతినిధులు నిమ్మ సురేందర్‌రెడ్డి, నరేష్, నగేష్, పవన్,మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుంది

**-సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న జిల్లా సీపీఐ నాయకుల బృందం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రి వర్గంలో మొదటి సారిగా చోటు సంపాదించిన పొన్నం ప్రభాకర్‌ను సిద్దిపేట జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్వర్యంలో శుక్రవారం హైదారాబాద్‌లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం మంత్రి పొన్నం నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తారని తెలిపా రు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయ కులు జాగిరి సత్యనారాయణ,కొయ్యడ సృజన్‌కుమార్, యెడల వనేష్, కొమ్ముల భాస్కర్,ముంజగోపి, జేరిపోతుల జనార్ధన్‌లు ఉన్నారు.

## ఏబివిపి రాష్ట్ర నాయకులుగా మెదక్ వాసులు

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**
ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో మెదక్ జిల్లా వాసులకు సముచిత స్థానం కల్పించారు. ఏబీవిపి 69వ జాతీయ మహాసభలను దేశ రాజధాని అయిన ఢిల్లీలో నిర్వహించుకోవడం జరిగిందని అందులో మెదక్ జిల్లాకు చెందిన శశికాంత్‌ను వర్కింగ్ కమిటీ మెంబర్గా, ప్రశాంత్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన మెదక్ జిల్లాలో అనేక విద్యారంగ సంస్థల మీద అలుపెరుగని పోరాటం చేస్తామని అలాగే విద్యార్థికి ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సమస్య సాధనకై శ్రమిస్తామని వారు తెలియజేశారు. అలాగే ఈ బాధ్యతలను అప్పజెప్పినందుకు రాష్ట్ర శాఖ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇంటర్‌విద్య అభ్యసిస్తున్న రోజుల నుండి విద్యార్థి పరిషత్ సామాన్య కార్యకర్తగా ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం అలాగే పోలీస్ వ్యవస్థ మా ఉద్యమాలను అణిచివేసే విధంగా ప్రశ్నించే గొతుకలుగా మా విధానాలను వినిపెస్తే అణిచివేయడానికి అనేక అక్రమ కేసులు పెట్టినా, భయబ్రాంతులకు గురిచేసిన ఏనాడు కూడా వెనకకు తగ్గకుండా పనిచేశామన్నారు. అలాగే రాష్ట్ర శాఖ మామీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఇకముందు కూడా అనేక ఉద్యమాలు చేసి ఈ జాతీయ పునర్నిర్మాణం కోసం పని చేస్తున్న ఏబీవీపీలో మా వంతు పాత్ర పోషిస్తామని వారు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను ఆదుకున్న మాజీ సర్పంచ్



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**శివ్వంపేట, డిసెంబర్8 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన రెండు కుటుంబాలను ఆదుకున్న శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్ గుప్త ఉదార స్వభావమిది. వివరాలు ఇలా ఉన్నాయి.. శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మ్యాక బాలమణి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్రవంతి నవీన్ గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి అప్పటికప్పుడే 10 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేసి నేనున్నానంటూ ధైర్యం కల్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎలుకంటి బాలీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామస్థుల ద్వారా ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి స్రవంతి నవీన్ గుప్త 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, కొడకంచి రవీందర్‌గౌడ్, భాసంపల్లి ప్రభులింగంగౌడ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, బిచుకుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీశంకర్, వంజరి నాగభూషణం, కమలయ్యగారి వెంకటేష్, ఎలుకంటి వినోద్ కుమార్, దత్తాత్రేయ గౌడ్, బుగ్గారెడ్డి, తిరుపతిరెడ్డి, ఎలుకంటి నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**షాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన రాంసింగ్ తాండలో శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండువగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల నడుమ, భాజభజంత్రిల మధ్య, వేద పండితులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# మనిషి మనుగడకు స్వయం ఉపాధి చాలా ముఖ్యం

**-మంచి ఆలోచనలు మనిషి జీవితాలను మారుస్తాయి : సీపీ శ్వేత**



శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మంచి అలోచనలు మనిషి జీవితాలను మారుస్తాయని సీపీ శ్వేత అన్నారు. గ్రామీణ నిరుద్యోగ మహిళలకు, యువతులకు సిద్దిపేట పోలీసుశాఖ అధ్వర్యంలో యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అర్థిక సహకారంతో కారు డ్రైవింగ్ ఉచిత శిక్షణ పూర్తి చేసిన వారికి శుక్రవారం సీపీ శ్వేత చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 35 మంది 30 రోజుల పాటు నిపుణులైన డ్రైవర్లచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సమాజంలో ప్రతి మహిళా స్వయం ఉపాధి ద్వారా ఎవరి కాళ్ల మీద వారు నిలబడితే చుట్టూ ఉన్న ప్రజలు సమాజం గౌరవిస్తుందన్నారు. నేర్చుకున్నది ఎప్పటికీ చెడిపోదు జీవితంలో ఏదో ఒక రోజు తప్పకుండా ఉపయోగపడుతుందన్నారు. డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు చేసుకోవడానికి వాహనాల కొనుగోలు చేసుకోవడానికి ముందుకు వచ్చే మహిళలకు సంబంధిత బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మనిషి మనుగడకు స్వయం ఉపాధి చాలా ముఖ్యమని స్వయం ఉపాధి ద్వారా సమాజంలో తలెత్తుకొని జీవించవచ్చునని తెలిపారు. పైలేట్ ప్రాజెక్టుగా తీసుకొని మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ వికాస్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సత్య జిత్, సిబ్బంది నజీమ్, నాగరాజు, రవీందర్,పరంధాములు, రాజలింగం పాల్గొన్నారు.

# మీ బిడ్డగా సేవ చేస్తా..

**-ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**
**-ప్రజలు అద్భుత విజయాన్ని అందించారు**
**-అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా**
**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



క్యాంపు కార్యాలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ దంపతులు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్8 ప్రభాతవార్త:**
ప్రజలు గుండెల్లో పెట్టుకొని విజయాన్ని అందించారు.. ప్రాణం ఉన్నంత వరకు మీ బిడ్డగా సేవ చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి తరలివచ్చిన ప్రజలు రోహిత్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ ఆశీర్వాదం కోసం వచ్చిన ఆశీర్వాదం కోసం వచ్చిన తనను ప్రజలు సొంత బిడ్డగా ఆదరించారని, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా మా బిడ్డ రోహిత్ గెలవాలని ఓటు వేసి విజయాన్ని అందించారన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల రుణం తీర్చుకోలేనిదని, ఆదరించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజలు తన గెలుపు కోసం చేసిన కృషిని మరచిపోనని అన్నారు. చెప్పిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారు. మెదక్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. పదేళ్ల కాలంలో మెదక్ పూర్తిగా వెనకబాటుకు గైరిందని, ఈ సారి అన్ని రంగాల్లో మెదక్ ముందుండే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రావు, సురేందర్‌గౌడ్, బొజ్జ పవన్, ప్రభాకర్‌రెడ్డి, హాఫీజ్, శంకర్; రాజేష్, శేఖర్, రాజలింగం, మంగ మోహన్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్, మహేష్‌గౌడ్‌లతో పాటు వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలి

**కొల్చారం, డిసెంబర్8 ప్రభాతవార్త:**
ఎల్లమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని రంగంపేట గ్రామ గౌడ సంఘం సభ్యులు కొమ్ముల రవీందర్‌గౌడ్, బచ్చంగారి సత్యాగౌడ్, గోపిగారి దుర్గేష్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన మల్లన్న ఆలయం ముందు గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం పురోహితులు నాగరాజు పంతులు వేదమంత్రోచ్చరణల మధ్య భూమిపూజ చేశారు. అందులో భాగంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ఆవరణలో నిర్మాణం కోసం బోరు బావి త్రవ్వకాన్ని ప్రారంభించారు. బోరు బావిలో నీళ్ల పుష్కలంగా రావడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు రవీందర్‌గౌడ్, సత్యాగౌడ్, దుర్గేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ రంగంపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ఆశీస్సులతో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ చేసి, బోరు బావి త్రవ్వకాన్ని ప్రారంభించామని తెలిపారు. తల్లి కృపాకటాక్షాలతో అందరినీ చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల రవీందర్‌గౌడ్, బచ్చంగారి సత్యాగౌడ్, గోపిగారి దుర్గేష్‌గౌడ్, గోపిగారి జయరాజ్, యాదాగౌడ్, వెంకట్‌గౌడ్, సాయాగౌడ్, రామకృష్ణగౌడ్, గోపిగారి సత్యాగౌడ్, కొడకంటి యాదాగౌడ్, ఎల్లాగౌడ్, సార రమేష్‌గౌడ్, పెద్దఎత్తున గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్న దృశ్యం

# వామ్మో..న్యూమోనియా..!

**-లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు**
**-పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు**
**-జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన**

**హైదరాబాద్,డిసెంబరు 9,ప్రభాతవార్త:**
చలితీవ్రత పెరగడంతో న్యూమోనియాతో వణికిపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లన్లు, నూమ్యమోనియా,బ్రాంకైటీస్,ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మానియా,ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధిబారిన పడేవారిలో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా,చిన్నారుల్లో వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి,తాగే నీరు ద్వారా వా ్యధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది. అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

### నాలుగు రకాలుగా సోకే అవకాశం..

వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియల్ నిమోనియా, వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్‌ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించి ఇచ్చే పీసీవీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా,మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చవతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

### ఈజాగ్రత్తలు అవసరం..

-ఈకాలంలో పొగమంచు ఎక్కువ.ఫలితంగా గాలిలో కాలుష ్యంపైకి పోదు. వాకింగ్‌కు వెళ్ళేవారు దీనిబారిన పడి వివిధ శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. బాగా ఎండవచ్చాక నడకకు వెళ్ళాలి. ఉన్నిదుస్తులు, చేతులకు తొడుగుల,వ ుక్కు,చెవులు మూసేలా ముసుగుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపాడుకోవచు ్చ. సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయడం మంచింది.
-పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు, షూ, చేతులకు తొడుగులు, కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే
-నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, ఎన్ఐసీయూ ఉన్న శిశువులు, అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు.
-గర్భిణులు,అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఉదయం,సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి.
-అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉటుంది. చలిలో తిరగడం వల్ల ఇలాంటి వారు త్వరగతిన వైరల్ వ్యాధులభారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు,నోరు,చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తులను వేసుకోవాలి.
-ఎయిడ్స్,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోదశక్తి తక్కువ,చలిలో తిరగడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది.
-బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు,చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు.
-తుమ్మినప్పుడు,దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి.
-పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి.
-సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు. .పిల్లలు,వృద్ధులు,న్యూమోనియా,స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాకి ్సన్లు తీసుకోవాలి.

## గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**మొయినాబాద్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క రికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. మొయినాబాద్ ఎంపిపి కార్యాలయం ముందు శుక్రవారం నాడు మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించినందుకు అభినంద నలతో ముంచెత్తారు. పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎండి మహిబూబ్, సర్ధార్ మార్కెట్ కమిటీ వైస చైర్మన్ ఎండి రవుఫ్, సురంగల్ గ్రామ టిఆర్ఎస్ నాయ కులు గడ్డ మంది రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల రామచందర్, హౌస్‌ల భాస్కర్ చారి, సురేందర్‌గౌడ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్, డేవిడ్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**మొయినాబాద్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రానికి ఇందిరమ్మ రాజ్యం రేవం త్‌రెడ్డి ద్వారా సాధ్యమని అన్నారు. ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డికి వారంతా శుభాకాంక్షలు తెలియజేస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు షాబాద్ దర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మిలి మాణయ్య, మండల సిపిఐ కార్యదర్శి కె.శ్రీనివాస్, మండల సహకార సంఘం చైర్మన్ చంద్రరెడ్డి, జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు కేబుల్ రాజు, మొయినాబాద్ గ్రామ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజుద్దీన్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రగతిభవన్‌కు పేరు మార్పుపట్ల హర్షం



పూలే విగ్రహాల వద్ద పోచమ్మల అశ్వినీ

**రామాయంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**
ప్రగతిభవన్ పేరుమార్చి మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా నామకరణం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సావిత్రిబాయి పూలే సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు అశ్విని ముదిరాజ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాపూలే కలలు కన్న సమసమాజాన్ని నిర్మించి మహనీయుల ఆశయాల మేరకు ప్రజలకు సేవలు అందించి పేదరికాన్ని నిర్మూలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజులలో తెలంగాణ వ్యాప్తంగా పేదరికంతో ఎవరు ఉండకూడదని కూడు, గూడు, గుడ్డకు ఎవకరికి లోటు రాకూడదని అలా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరికీ మహనీయుల ఆశీస్సులు దక్కాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రజలందరూ మహనీయుల చిత్రపటాలను వారి వారి ఇండ్లలో ఉంచుకోవాలని రేపటి తరం పిల్లలందరికీ మహనీయులు చేసినటువంటి సేవలను, త్యాగాలను వివరించి మహనీయుల పట్ల గౌరవం పెంపొందించుకునేలా ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలకు తెలియజేయాలని ఈసందర్భంగా ప్రజలకు కోరారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో మండల వాసికి చోటు

**నిజాంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బండారి ప్రశాంత్‌కి చోటు దక్కింది. రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ఆధ్వర్యంలో నియమించిడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అనేక ఉద్యమాలు చేసి జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేస్తూ, విద్యార్థుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తానని అన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



అయ్యప్పస్వామి పడిపూజా దృశ్యం

**నిజాంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం రోజున గురుస్వామి ఎర్రగౌడ్ ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శబరిమలై నుండి వచ్చిన తాంత్రి ఉన్నికృష్ణన్ నంబూద్రి చేతుల మీదుగా జరిగిన ఈ పూజా కార్యక్రమానికి నిజాంపేట మండలంతో పాటు రామాయంపేట, నార్సింగి, దోమకొండ, బీబీపేట తదితర ప్రాంతాల నుండి భారీగా అయ్యప్ప స్వాములు హాజరై భజనలు, కీర్తనలు చేశారు. అయ్యప్ప నామస్మరణలతో భజనలతో గ్రామం మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వాములకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జితేందర్‌గౌడ్, భీం గురూజీ, కృష్ణమూర్తి, మర్కు నగేష్, రెడ్డిశెట్టి రవీందర్, రంజిత్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నైన్ వెంకటేశం, మహారాష్ట్ర రాజుగౌడ్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్**

**కొల్చారం, డిసెంబర్8 ప్రభాతవార్త:**
నేడు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9.00 గంటలకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కమలాపూర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**-లక్ష రూపాయల ఆస్తి నష్టం**



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**పెద్దశంకరంపేట, డిసెంబర్8 ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కమలాపూర్‌కు చెందిన జాడ్ సాయిలు ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇంట్లో ఉన్న దాదాపు 50 వేల రూపాయలు నగదు, ఇతర వస్తువులు మొత్తం కలిపి సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక యంత్రంతో మంటలను ఆర్పి వేశారు. అగ్నిమాపక సిబ్బంది శ్రీశైలం, రాజేందర్, రమేష్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన జాడ్ సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్ నాయక్

**యాచారం డిసెంబరు8,ప్రభాతవార్త :** యాచారం మండల మాజీ ఎంపిపి రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో శుక్రవా రం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.వ్యవసాయ సహకా ర సంఘం మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ బొక్క సత్యనారాయణ రెడ్డి,ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్,లీక్కి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలిపారు.మాజీ ఎంపిపి మాట్లాడుతూ..కాంగ్రెస్ తోటే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి జరుగుతుందన్నారు.నిరుపేదలైన అర్హులకే సంక్షేమ పథకాలు ఉండేందుకు కాంగ్రెస్‌లోనే సాధ్యమన్నారు.40 సంవత్సరాల ఆకాంక్ష మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపుతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చరిత్ర సృష్టించింది అన్నారు.



పండురంగ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## పాండురంగ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కంది, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొలువున్న శ్రీ పాండురంగస్వామి ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బుజ్జి పంతులు, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, నాయకులు నక్క నాగరాజు గౌడ్, మోహన్‌రెడ్డి, నందు కిషోర్, యండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## 11న బాదల్‌గావ్‌లో కార్తీక దీపోత్సవం

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన మండలంలోని బాదల్‌గావ్ గ్రామంలోని పంచలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఉదయం 5 గంటలకు శివాలయంలో అభిషేకం, పూజా కార్యక్రమం, రాత్రి 6 గంటలకు కార్తీక దీపోత్సవం, అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉత్సవాల్లో పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులు కావాలని కమిటి బాధ్యులు వినతి చేశారు.

## 11న మండల సర్వసభ్య సమావేశం

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఈ నెల 11న ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహస్తున్నట్లు ఎంపిడిఓ శాజిలోద్దిన్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, సమావేశానికి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కన్నారు. సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో సమావేశానికి విధిగా హాజరుకావాలని శాజిలోద్దిన్ వివరించారు.

## మనూర్‌లో ప్రారంభమైన దర్గా జాతర ఉత్సవాలు



మనూర్‌లో పాదుల్లా హుస్సేని దర్గాను దర్శించుకుంటున్న భక్తులు

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో కొలువున్న హజరత్ సయ్యద్ పాదుల్లా హుస్సేని దర్గా జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. దర్గాకు చేరుకున్న భక్తులు దర్గాకు దట్టీలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉత్సవాల్లో పాల్గొన్నారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 11న మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడివో

**నాగల్‌గిద్ద, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన ఎంపిపి అధ్యక్షులు మోతీబాయి రాథోడ్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రాజశేఖర్ కులకర్ణి తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి మండల సభ్యులు హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. సమావేశానికి నారాయణఖేడ్ శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరవుతున్నారన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం



స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

**వర్గల్, డిసెంబర్ 8(ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీకమాసంలో నాలుగవ శుక్రవారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను జరుపుకున్నారు. శుక్రవారం 62 మంది జంటలు సత్యనారాయణస్వామి వ్రతాలను జరిపించుకోగా, స్వామివారి నిత్య కళ్యాణములు 6, స్వామివారికి నిజాభిషేకాలు 5 జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని నేడు ప్రత్యేక పూజలు

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని నల్లపోచ కేసరి హనుమాన్‌దేవాలయంలో శనివారం పూజలు నిర్వహించనుండటం జరుగుతుందని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ బెజ్జల వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డితో పాటు వివిధ మండలాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గాణఘాపూర్‌కు భక్తుల పాదయాత్ర

**మనూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని గాణఘాపూర్ పుణ్యక్షేత్రాన్ని కార్తీక పౌర్ణమి పర్వదినాన దత్తాత్రేయుడిని దర్శించుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు. గాణఘాపూర్ క్షేత్రానికి మనూర్‌తోపాటు మండలంలోని బాదల్‌గావ్, దోసపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవాన్ని స్మరిస్తూ పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలు దేరిన వారిలో బీరాదర్ దత్తు, డాక్టర్ అమృత్, కుక్కు, అశోక్, నర్సిలు, సత్యనారాయణ, మారుతి, అశ్విన్, ఉమాకాంత్, శరణప్ప తదితరులు ఉన్నారు.



గాణఘాపూర్‌కు పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

# చెరుకు రైతులకు బకాయి డబ్బులు ఇప్పిస్తా

### మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకును తోలిన రైతులకు అందాల్సిన బకాయి బిల్లులను వెంటనే అందేలా కృషిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూర్ (బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారాన్ని ఆయన సందర్శించి కార్మికులతో, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతులకు అందాల్సిన బకాయలు అందించేలా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామన్నారు. బకాయిల విషయమై అక్కడినుంచే ఫోన్‌లో కర్మాగార యాజమాన్యంతో మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైడెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎంజి రాములుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పి.నరసింహారెడ్డి, కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

**రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోండి...**

జహీరాబాద్ పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు వెంటనే కొత్త రోడ్లు నిర్మించేందుకు చర్యలు చూపట్టాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ డి.సుభాష్‌రావుతో కలిసి పట్టణంలోని పలు వార్డులలో మాజీ మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలోని రోడ్ల పరిస్థితి చాల అధ్వానంగా ఉందని, వెంటనే సిసిరోడ్లను వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి సుభాష్‌రావు, నాయకులు యంజి రాములుయాదవ్, ఎండి ఖాజామియా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో మునిసపల్ కమిషనర్‌తో కలిసి పర్యటిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్



కలక్టరేట్‌లో సంబరాలు చేసుకుంటున్న టీఎన్జీఓ బాధ్యులు

## కలెక్టరేట్‌లో టీఎన్జీవోల సంబరాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన సందర్భాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్‌లో టీఎన్జీఓ బాధ్యులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం జగదీశ్వర్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు, జేఏసి చైర్మన్ ఎండి జావీద్ అలీ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించుకుంటూ పటాకులు కాలుసూనత సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జావీద్ అలీ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి టీఎన్జీవో తరఫున సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకుపోతామన్నారు. జిఓ 317లో నష్టపోయిన ఉద్యోగులకు తిరగి వారి సొంత జిల్లాలకు తీసుకొచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వానికి వారు వినతి చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం సభ్యులు నిర్మల రాజ్ కుమార్, నేతి శ్రీనివాస్, టిజిఓ అధ్యక్షులు వైద్యనాథ్, పంచాయితీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్, తాలుకా బాధ్యులు నవాజ్, భాస్కర్, సుధామని, శ్రీకాంత్‌గౌడ్, సాయి, యాదవరెడ్డి, వరకాల విజయకుమార్, జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత



అక్రమ కట్టడాలపై గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

**నర్సాపూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ భూమిల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను రెవెన్యు, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో కూల్చివేశారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని 76 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యు, మున్సిపల్ సిబ్బందిచే కూల్చివేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌లోని 76 సర్వే నెంబర్‌లోగల ప్రభుత్వభూమిలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారన్న విషయం తెలుసుకుని జెసిబిలతో కూల్చివేశామన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమ లాద్రి, ఆర్ఐ ఫైజల్, టిపిఓ భూపతి, రెవెన్యు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థత చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్‌రావు సూచనల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన రెసిడెన్షియల్ బాలుర న్యాయ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె హనుమంతరావు మాట్లాడుతూ అందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మన రాజ్యాంగ కల్పించిన హక్కు అన్నారు. మానవ హక్కులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. విద్యా హక్కు నుంచి సమాన వేతనం వరకు విడిహెచ్‌ఆర్ వారు మొట్ట మొదటిసారిగా మనవళి యొక్క విడదీయరాని హక్కులను స్థాపించారన్నారు. కళాశాల విద్యార్థులకు చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల సిబ్బంది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణనాయక్, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి చైతన్య, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వెకటరమణారెడ్డికి శివాజీ చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

## కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, డిసెంబర్ 8.ప్రభాతవార్త:** కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని శుక్రవారం ఆపార్టీ కౌన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, నాయకులుహన్మంతు వెంకటరమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి అసెంబ్లీ స్థానంనుంచి బిజెపి ఎమ్మెల్యేగా వెంకటరమణారెడ్డి పోటీలో నిలిచి రేవంత్‌రెడ్డి, కెసిఆర్‌పై విజయం సాదించారు. ఇద్దరి ముఖ్యమంత్రులపై విజయం సాధించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కామారెడ్డిలోని బిజెపి కార్యాలయంలో నర్సాపూర్ వారు కలిసి శివాజీ చిత్రపటాన్ని అందజేసి శాలూవాతో సత్కరించారు.

## హుస్నాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు పొన్నంతోనే సాధ్యం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తించి తీసుకురావాల్సిన బాధ్యత పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌గౌడ్ మంత్రి వర్గంలో చోటుసాధించిన నేపథ్యంలో ఆయనను సిపిఐ నేతలతో హైదరాబాద్‌లోని సచివాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నంతో పవన్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తారని నమ్మి భారీ మెజారితో గెలిపించారన్నారు. మంత్రిని కలిసిన వారిలో సిపిఐ నాయకులు జాగిరి సత్యనారాయణ, కొయ్యడ సృజన్‌కుమార్, ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, ముంజగోపితో పాటు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

### ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి**

**హుస్నాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పిన ఆరుగ్యారంటీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని నేడు(శనివారం) మధ్యాహ్నంనుండి మహిళలందరికి ప్రయాణ హామీని ప్రారంభిస్తున్నట్లు టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా రెండవ గ్యారంటీ అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని 10లక్షలకు పెంచుతున్నాట్లు తెలిపారు. అనంతరం హుస్నాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్‌గౌడ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉచిత బస్సు సౌకర్యంపై గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చిత్తారి రవి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, సింగిల్ విండో డైరెక్టర్ హన్మిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, నాయకులు వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

# పంటల సాగు వివరాల నమోదు తప్పులతడక

- వరికి బదులుగా పత్తి పంట నమోదు
- కార్యాలయాల్లో కూర్చుని నివేదికల తయారీ
- సర్వసభ్య సమావేశంలో అధికారులపై సభ్యుల ఆగ్రహం

**పుల్కల్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారులు నమోదుచేసుకోకుండా కార్యాలయాల్లో కూర్చుని తమ ఇష్టారీతిగా పంటల సాగు వివరాలు నమోదు చేశారని, రైతులు వరి పంటను సాగుచేస్తే అధికారులు పత్తి పంట సాగు చేసినట్లు నమోదు చేశారని మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎంపిపి అధ్యక్షుడు పట్లోళ్ల చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారుల తీరుపై ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు డప్పూరి శ్రవణ్‌కుమార్, దిగోల దుర్గయ్యముదిరాజ్, కలాలి వీరాగౌడ్ మండిపడ్డారు. మండలంలో 5క్లస్టర్‌లకు ఒక్కో వ్యవసాయ విస్తీరణ అధికారితోపాటు మండల వ్యవసాయ అధికారి ఉన్నప్పటికి రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగు చేస్తున్న పంటల వివరాలను రికార్డుల్లో నమోదు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులు వరి పంట సాగుచేస్తే పత్తి పంట సాగు చేసినట్లు రికార్డు చేయడం విచారకరమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవకపోవడం విడ్డూరంగా ఉందని సభ్యులు విచారం వ్యక్తంచేశారు. మిన్‌పూర్‌లో అంగన్‌వాడి గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురాలని కోరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జవాబుదారితనం కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసిఎంఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. సమీప అడవిలో పనులు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి చేయిస్తున్నారని, స్థానికులను పనులకు పిలవడం లేదని సభ్యులు సభదృష్టికి తీసుకు వచ్చారు.

సమావేశంలో ఎంపిడిఓ జయలక్ష్మీ, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, పిఆర్ ఏఈఈ శశికుమార్, ఉద్యానవన శాఖ అధికారి కీర్తి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ లక్ష్మీ ప్రసాద్, ఎంఈఓ దండు అంజయ్య, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపిఓ సంతోష్ కుమార్, ఏఈఓ చైతన్య, ఐకెపి ఏపిఎం శివలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ అంజయ్య



మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీకి రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న ఏఎంసి చైర్మన్ మాదాసు, పాలకవర్గం

## మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు రాజీనామా

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గం రాజీనామా చేస్తున్నట్లు ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రకటించారు. శుక్రవారం గజ్వేల్‌లోని మార్కెట్ కార్యాలయంలో తమ రాజీనామా పత్రాన్ని మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలం నుండి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తున్నానని, తనకు తన సతీమణికి రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల జీవితాంతం రుణపడిఉంటామన్నారు. మూడున్నరేళ్ళ పాలనలో తనకు సహకరించిన డైరెక్టర్లు, సిబ్బంది, వ్యాపార వర్గాలు, రైతులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని, ప్రజల సేవలో నిరంతరం కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తామని, నియోజకవర్గ ప్రజలు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా ముందుండి పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బీరప్ప యూత్ సభ్యులు

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామానికి చెందిన కురుమ నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. నాగరాజుకు భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బీరప్ప యూత్ నాయకులు శుక్రవారం సంగుపల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. సహాయం అందజేసినవారిలో యూత్ సభ్యులు తుప్పతి సంపత్, స్వామి, శేఖర్, రమేష్, కొమురయ్య, అశోక్, లింగం, శేఖర్, రాజు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పార్టీ కార్యకర్తలకు బిఆర్‌ఎస్ అండ



చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** పార్టీ కార్యకర్తలకు బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్త అరే రాజు రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఆయన బిఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం పొందాడు. ఆయన కొన్ని రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పార్టీ తరపున ఆయనకు రెండు లక్షలు మంజూరయ్యాయి. చెక్కును మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి వారి కుటుంబసభ్యులకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన బోధనకు కృషి చేయాలి : డిఇవో

**చిన్నశంకరంపేట, నవంబర్ 8,ప్రభాతవార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేలా ఉపాధ్యాయులు పాటుపడాలని డీఈవో రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం మండల పరిధి సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వెనకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులలో పోటితత్వం పెంచి, వారిని చదివించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. విద్యార్థులు గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదుగుతారన్నారు. విద్యా వ్యవస్థలో చేపట్టాల్సిన సంస్కరణలపై ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డీఈవో రాధాక్రిష్ణను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంవో సుదర్శనమూర్తి, రవీందర్‌రెడ్డి, ప్రసీద్, పుష్పవేణి, శ్రీనివాస్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో రాధాకృష్ణ

## ప్రమాదానికి గురైన ఆటో టైర్లు, బ్యాటరీ చోరీ

**చిన్నశంకరంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:**

కొన్ని రోజుల క్రితం ప్రమాదానికి గురైన ఆటో నుండి గుర్తు తెలియని దుండగులు ఆటో టైర్లు, బ్యాటరి సీట్లు ఎత్తుకెళ్లిన సంఘటన మండల శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. ఆటో యజమాని శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం.. గత నెల 24వ తేదిన తన చిన్న కుమారుడు కరుణాకర్ గజగట్లపల్లి నుండి గవ్వలపల్లి వైపుకు ఆటో తిసుకొని వెళ్తుండగా ఎదురుగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆటోను ఢీ కొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న గణేష్ అక్కడికక్కడే మృతి చెందగా, ఆటో డ్రైవర్ కరుణాకర్, మరో యువకుడు సందీప్‌లు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ కరుణాకర్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు ముక్కు, ఎడమ కన్ను పూర్తిగా దెబ్బతింది. కుటుంబ సభ్యులు భాగ్యనగరంలో తలకు శస్త్ర చికిత్స చేయించి ఆసుపత్రిలోనే ఉన్నారు. గురువారం సాయంత్రం వరకు ఆటోలో ఒక్క వస్తువు కూడ పోలేదని, చూసిన వారు తెలిపారు. శుక్రవారం ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు శంకర్‌కు సమాచారం అందించారు. శంకర్ కుమారుడు సుధాకర్ వెళ్లి చూడగా ఆటోలోని మూడు టైర్లు, సీట్లు, బ్యాటరి, రెడియో, సౌండ్ బాక్స్‌ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. వాటివిలువ సుమారు 50వేల వరకు ఉంటుందని తెలిపారు. అటు సోదరుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే, దుండగులు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లడంతో కన్నీంటి పర్యంతమయ్యాడు సుధాకర్. పోలీసులకు సమాచారం అందించడంతో ఆటోను ప్రమాదస్థలి నుండి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## అనారోగ్యంతో కో-ఆప్షన్ సభ్యుడు మృతి

**ములుగు, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** ములుగు మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఖాజాపాషా గతకొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఖాజాపాషా మృతదేహాన్ని ఖురాన్ ఆచారం ప్రకారం మజీద్‌కు తీసుకెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు ఖాజాపాషా కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.